01ATP06f_01ATP06f.qxd 06-10-2023 PM 11:27 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 07 అక్టోబర్ 2023 పేజీలు : 04

విశ్వాసానికి మారుపేరు సునక రాజు

- విశ్వాస ఘాతుకానికి మారుపేరు సీఎం జగన్
- సునక రాజుకి వినతిపత్రం అందజేసిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్
- మన ప్రాంత అభివృద్ధి మన ఓటుతోనే సాధించుకోవాలి
- రండి కదలి రండి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం
- అపద్ధపు వాగ్దానాలతో గద్దెనెక్కిన వారికి తనగిన బుద్ధి చెబుదాం..
- తెలుగుదేశ పతాకం నిలబెట్టి తీరుతాం.. టీడీపీ సీనియర్‌నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

నినాదాలు చేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

మన ప్రాంత అభివృద్ధి మన ఓటుతోనే సాధించుకోవాలని, రండి కదలి రండి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం అని అపద్ధపు వాగ్దానాలతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుదాం అని తెలుగుదేశ పతాకం నిలబెట్టి తీరుతాం అని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై అనంతపురం తపోవనం పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆయన కార్యాలయం వద్ద నిర్వహించిన రిలే దీక్షలకు శుక్రవారం 11వ రోజు గుత్తి మండలం కరిడికొండ గ్రామ ప్రజలు, పామిడి పట్టణ ప్రజలు సంఘీభావం తెలిపారు. సీఎం డౌన్‌డౌన్ నారా చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. విశ్వాసానికి మారుపేరు సునక రాజు అని, విశ్వాస ఘృతుకానికి మారుపేరు సీఎం జగన్‌రెడ్డి అని, శునక రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ఒకపూట ముద్ద పెడితే ఇంటికి కావలా ఉంటాడు సుకరాజు మరి ఐదేళ్లకు సరిపడా (ఓటు) ముద్ద జగన్‌రెడ్డికి పెడితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును 30 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారన్నారు. ప్రతిపక్షంలో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు మీ ఇంటి వద్ద కొడుకుని మీ మనవడునని మీ అన్న తమ్ముడునని అక్క చెల్లెమ్మలు ఆశీర్వదించాలని ప్రత్యేక హోదాతో పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని, సిపిఎస్ రద్దు చేస్తానని, 45 ఏళ్లకే ఫించన్ ఏర్పాటు చేస్తానని అక్క చెల్లెమ్మలకు అండగా మద్యపాన నిషేదం చేస్తానని, రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పిస్తానని, ఉచిత విద్యుత్ అందజేస్తానని వంటి హామీలను ఇస్తే ప్రజలు 151 అసెంబ్లీ సీట్లు గెలిపిస్తే గద్దెనెక్కి తరువాత సీఎం జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్ని తుంగలోకి తొక్కారన్నారు. ఈ కార్యక్రమంలో కరిడికొండ సూరి, వెంకట ప్రసాద్, నరేంద్ర, మద్దిలేటి, బ్రహ్మానందరెడ్డి, వెంకట రాముడు, రామకృష్ణ, నారాయణ, షేక్షావలి, మసూద్‌ఖాన్, షాపీర్, లకుండే జీలాన్, రజాక్, వలి, రమేష్ యాదవ్, హరికృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సునకానికి వినతిపత్రం అందజేస్తున్న పిజెఆర్

శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం

తాము అధికారంలోకి వస్తే రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తిచేస్తాం-రఘువీరారెడ్డి

మడకశిర అక్టోబర్ 06 ప్రభాతవార్త;

దేశంలో త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సంసిద్ధమవుతున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమవేశం జరుగనున్నదని ఈ సమవేశంలో త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికను రూపొందించడానికి కసరత్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అంతేకాక ఇండియా కూటమితో కలసి ప్రజలదరికి మేలు చేసే విధానాలను ముందుకు తీసుకెళ్లడానికి చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకి బలపడుతోందని ఆయన అన్నారు. తెలంగాణాలో రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క ఇద్దరూ సంతకం చేసిన ఆరు గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి వెళ్లి చేరవేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కర్నాటక రాష్ట్రంలో సైతం సిద్ధరామయ్య డికే శివకుమార్ అమలు చేసే ఐదు పథకాలను ఇంటింటికి చేర్చడంతోనే అక్కడ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. తెలంగాణాలో అదే తరహాలో ఇంటింటికి చేరవేసి అధికారంలోకి వస్తామని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల దురదృష్టమో లేదా కాంగ్రెస్ పార్టీ దురదృష్టమో కానీ 2014లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఉంటే 2019 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉండేవారమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పోలవరం ప్రాజెక్టును అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే 2014 వరకు ప్రాజెక్టు పనులను 80శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జగన్ ప్రభుత్వాలు దాగుడుమూతలతో పోలవరం ప్రాజెక్టును ఇప్పటివరకు పూర్తి చేయలేదని అన్నారు. నేడు మాత్రం ప్రాజెక్టు వ్యయం పెరిగిందని గగ్గోలు పెడితే ప్రయోజనం ఏంటని ఐదు సంవత్సరాలలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును పది సంవత్సరాలైన పూర్తి చేయకపోతే ఖర్చు పెరగడం తప్ప మరి ఏంటని ప్రభుత్వాలను ప్రశ్నించారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మించవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించి ఆలస్యం జరుగుతోందని కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దానిని వారి ఆధీనంలో ఆరు నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే ఇండియా ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే కృష్ణ జలాలను సమృద్ధిగా రాయలసీమ ప్రాంతానికి వినియోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంద ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి శ్రీధర్, మంజునాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా మేడం వరప్రసాద్

మేడం వరప్రసాద్

హిందూపురం టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ సత్య సాయిజిల్లా ఉపాధ్యక్షుడిగా హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మేడం వరప్రసాద్‌ను ఆపార్టీనాయకులు మరోసారి ఎంపిక చేశారు. గత 20 ఏళ్లుగా భారతీయ జనతాపార్టీలో బిజెవైఎం పట్టణ కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడిగా అసెంబ్లీ కన్వీనర్‌గా జిల్లా కార్యదర్శిగా మేడం వరప్రసాద్ పలు పదవుల్లో పార్టీకి సేవలందించారు. ఈ మేరకు ఆయన్ను పార్టీగుర్తించి మరోసారి జిల్లా ఉపాధ్యక్షుడి పదవికి ఎంపికచేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడం వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లాఉపాధ్యక్షునిగా నా ఎంపికకు సహకరించిన పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు మరింత ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు. అదేవిధంగా భారతీయ జనతాపార్టీ నూతన కమిటీలో జనరల్ సెక్రటరీగా హిందూపురం పట్టణానికి చెందిన అమరదేవేంద్రను, కార్యదర్శిగా తిరుమలేశు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా అశోక్‌ను నియమించారు. నూతన కమిటీలో ఎంపికైన నలుగురికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

చెప్పింది చేశాం.. చేసింది ప్రజల్లోకి తీసుకెళ్దాం

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, అక్టోబర్ 6 ప్రభాతవార్త

గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశామని, మనం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ క్లస్టర్-1,2,4 పరిధిలోని ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఉద్దేశ్యం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన తీరుపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారతదేశంలో ఎందరో ముఖ్యమంత్రులు పరిపాలించారని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ సుపరిపాలనను అందిస్తున్నారని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98 శాతం పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందని వివరించారు.

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎవరి ప్రమేయం లేకుండానే నేరుగా రూ.3.38 లక్షల కోట్లను ప్రజల ఖాతాల్లోకి జమా చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. ప్రజలకు మేలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు రోజుకోకుట్ర చేస్తున్నాయని వివరించారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో అడుగడుగునా అవినీతికి పాల్పడి అవినీతి కేసులలో ఆధారాలతో చంద్రబాబునాయుడు జైలుకు వెళ్తే వారి అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు వైసీపీ ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి వైసీపీ కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు. అనంతపురం నగరంలో నాలుగేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేశామని, ప్రజల్లోకి వెళ్లినప్పుడు వీటన్నింటినీ వివరించాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్

- మంత్రి ఉషాశ్రీ చరణ్

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి మరుగైన వైద్యం అందేలా అత్యాధునిక పరికరాలతో నిపుణులైన వైద్య సిబ్బందితో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ తెలిపారు. ప్రభుత్వం అంటే ప్రజలకు సేవ చేయడం అనేది కేవలం నినాదం మాత్రం కాదని, అది ప్రభుత్వ విధానమన్నారు. వెట్టూరు మండలం అయ్యగార్ల పల్లి గ్రామంలో సర్పంచు కె.భారతి, అధ్యక్షత వహించి నిర్వహించిన జగన్న ఆరోగ్య సురక్ష క్యాంపు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌ను పరిశీలించారు. అలాగే స్టాల్‌లోని వైద్యులతో, సిబ్బందితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికి విచ్చేసిన రోగులను పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మ ంత్రి మాట్లాడుతూ.. పల్లెలు, గ్రామాల్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్టు డాక్టర్లు వచ్చి వైద్యం అందించడం గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయడం, ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. అవసరమైన వారికి తదుపరి పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో వారివారికి సంబంధించి 11 రకాల పరీక్షలను కూడా వారికి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవసరాన్ని బట్టి వారికి అన్ని పరీక్షలు ఇక్కడే నిర్వహించి వారికి తగు వైద్యం అందిస్తూ ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కె.మంజునాథ్, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ శివన్న యాదవ్, మండల అధ్యక్షులు లక్ష్మిదేవి సోమనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి ముత్యాలు, సర్పంచులు రామాంజినేయులు, లక్ష్మినాగరాజు, సత్యనారాయణరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పెరుగు తిమ్మరాజు, సింగిల్ విండో ప్రెసిడెంట్ గొర్ల గంగాధర్, శెట్టూరు మాజీ సర్పంచు బొమ్మజీ రమేష్, వైస్ సర్పంచి పోస్టు రామకృష్ణ, హరినాథ్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్, ఎమ్మార్వో, ఎంపిడిఓ స్థానిక సచివాలయ సిబ్బంది గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతోపాటు చిన్న పిల్లల వైద్య నిపుణులు, ఇతర వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆశావర్కర్లు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రాయితీ లోన్లు ఇప్పిస్తానని నమ్మించి నట్టేట ముంచి పరారయ్యాడు..!

- ఉరవకొండలో వెలుగుచూసిన ఒక వ్యక్తి ఘరానా మోసం - చిరు వ్యాపారుల నుండి రూ.30 లక్షలు వసూళు చేసుకొని పరార్ - లబోదిబోమంటూ శాపనార్థాలు పెడుతున్న బాధిత చిరు వ్యాపారులు



పోలీసులకిచ్చిన పిర్యాదు పత్రాన్ని చూపుతున్న బాధితురాలు ఆకుల మహేశ్వరి, పరారైన వ్యక్తి ఆధార్ కార్డు ప్రతి , ఒకరికి ఇచ్చిన యూనియన్ బ్యాంక్ బోగస్ చెక్కు ప్రతి

ఉరవకొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 50శాతం రాయితీ రుణాలు ఇప్పిస్తానంటూ చిరువ్యాపారులకు నమ్మబలికి దాదాపు 30 లక్షల రూపాయలు వసూళు చేసుకొని రాత్రికి రాత్రే మూటముళ్లి సర్దుకొని ఊరి నుండి పరారయ్యాడో ఘనుడు. దీంతో తాము మోసాపోయామని గమనించిన బాధిత చిరు వ్యాపారులు తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయిస్తున్నారు. బాధిత చిరువ్యాపారులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...కర్నూలు జిల్లా గోనేగుండ్ల గ్రామానికి చెందిన యం.శేఖరుబాబు గత ఐదేళ్ల క్రితం కుటుంబంతోపాటు ఉరవకొండకు వచ్చి స్థానిక పాత స్టేట్ బ్యాంకు ప్రాంతంలోని భక్తమార్కెండేయస్వామి ఆలయం ముందు ఒక ఇంట్లో అద్దెకు దిగాడు. కలివిడిగా ఉంటూ స్థానికులతో తాను ఎస్సీ కార్పొరేషన్ ఏజెంటునని పరిచయం పెంచుకున్నాడు. ఈక్రమంలో గత 8 నెలల నుండి రాయితీ రుణాల ఇప్పిస్తానంటూ ఘరానా మోసానికి తెర లేపాడు. చిరు వ్యాపారులను టార్గెట్ చేసుకొని వారికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 50శాతం రాయితీతో రుణాలు ఇప్పిస్తానని మీరు తొలుత డబ్బు డిపాజిట్ చేస్తే మీకు కావలసినంత రుణం లభిస్తుందని నమ్మబలికాడు. ఈ విషయమై పలుమార్లు రుణాలు మంజూరు చేసే బ్యాంకు అధికారులంటూ తాను సృష్టించిన నకిలీ వ్యక్తులతో ఫోన్లు చేయించి చిరు వ్యాపారులతో మాట్లాడించాడు. ఆయన మాటలను నమ్మిన చిరు వ్యాపారులు ఆయనకు లక్షలాది రూపాయలను నగదు రూపంలోనూ మరికొందరు అతను సూచించిన ఫోన్ పే నంబర్లకు నగదు ట్రాన్స్‌ఫర్ చేశారు. డబ్బులు కట్టించుకొని మీకు రుణాలు మంజూరు అయ్యాయంటూ బోగస్ చెక్కులు అందించి వాటిని బ్యాంకులో వేస్తే బ్యాంకులో వేస్తే మీ ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. దీంతో పలువురు చిరు వ్యాపారులు చెక్కులు తీసుకొని అనంతపురంలోని ఒక బ్యాంకుకు వెళితే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అలాంటి రుణాలు ఇవ్వడంలేదని అయినా ఎస్సీ రుణాలు ఇతర కులాలకు చెందిన మీకెలా ఇస్తారని ఇవి బోగస్ చెక్కులని మిమ్మల్ని ఎవరో నమ్మించి మోసం చేశాడని బ్యాంకు అధికారులు చెప్పడంతో తాము మోసపోయామని గ్రహించారు.

3వ తేదీన డబ్బులు పడతాయంటూ 2వ తేదీనే పరార్: ఈనెల 3వ తేదీన మీకు మంజూరైన 50శాతం రాయితీ రుణాలు మీ ఖాతాల్లో జమ అవుతాయని చెప్పిన ఘరానా మోసగాడు శేఖరుబాబు ఈనెల 2వ తేదీన రాత్రి తమ బంధువు ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తాను దగ్గరుండాల్సిన అవసరం ఉందంటూ భార్యా బిడ్డలతో కలిసి ఇంట్లోని సామాగ్రితోపాటు కారులో వెళ్లిపోయాడని బాధిత చిరు వ్యాపారులు చెబుతున్నారు. అతను చెప్పినట్లు 3న డబ్బు జమ కాకపోవడంతో అతనికి ఫోన్ చేయగా ఆ నంబర్ పనిచేయకపోవడంతో తాము మోసపోయినట్లు నిర్ధారణకు వచ్చి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పారు.

రూ.6 లక్షలు డబ్బులిచ్చి మోసపోయా: తనకు 15 లక్షల రూపాయలు రుణం ఇప్పిస్తానని చెబితే ఎమ్మిగనూరు, ఉప్పరపేటలోని రెండు ఇళ్లతోపాటు నగలు అమ్మి 6 లక్షల రూపాయలు నగదు ఇస్తే నమ్మించి నట్టేట ముంచి వెళ్లిపోయాడని పట్టణానికి బజ్జీలు వేసుకొని జీవనం సాగించే వితంతు మహిళ ఆకుల మహేశ్వరి విలపించారు. రుణం కోసం ఎదురుచూసి తన భర్త ఆకుల మహానంది నాలుగు నెలల క్రితం మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనతోపాటు చిరు వ్యాపారులు గౌరమ్మ, నాగవేణి, గంగమ్మ, లావణ్య, మహేశ్వరి, చంద్రశేఖర్, వెంకటరమణప్ప, వీరభద్రయ్య, గంగమ్మ తదితరులు కూడా అతనికి లోన్ల కోసం డబ్బులు కట్టి మోసపోయారని ఆమె వివరించారు.

ఏపియు డబ్ల్యూజె జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

నూతన కార్యవర్గ సభ్యులతో ఏపియు డబ్ల్యూజె నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఏపియు డబ్ల్యూజే నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అనంతపురం పట్టణంలోని వాల్మీకి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల అధికారిగా ఎన్.విజయరాములు వ్యవహరించారు. పరిశీలకులుగా ఐజెయు సభ్యులు కర్నూలుకు చెందిన నాగరాజు, కర్నూలు జిల్లా ఏపియుడబ్ల్యూజే అధ్యక్షులు ఈఎన్.రాజులు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. అధ్యక్ష, కార్యదర్శిళ స్థానాలతోపాటు మిగిలిన స్థానాలకు 17 మంది నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేసరికి ఒక్కొ పోస్టుకు ఒక్కొ నామినేషన్ మాత్రమే దాఖలైందని, దీంతో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎ న్నికల అధికారి జయరాములు పరిశీలకులు నాగరాజు, రాజులు ప్రకటించారు.

ఏపియుడబ్ల్యూజే నూతన కార్యవర్గం : గౌరవ అధ్యక్షులుగా ఆర్‌భోగేశ్వర్‌రెడ్డి, అధ్యక్షునిగా పయ్యావులప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మహ్మద్ ఆయుఫ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జెవి కంబగిరి, ఉపాధ్యక్షులుగా కె.తిప్పేస్వామి, కె.లోకరాజు, కె.లింగప్రసాద్, సహాయ కార్యదర్శిలుగా టి.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వి.రమేష్‌బాబు, పూలశెట్టి చలపతి, కోశాధికారిగా సిహెచ్ చౌడప్ప, కార్యవర్గ సభ్యులుగా యువ.శ్రీనివాసరాజున, ఎల్.మల్లికార్జున, బి.మల్లేష్, బి.భూమిరెడ్డి, పి.రామాంజినేయులు అక్కులప్ప, టి.శివశంకర్, బి.రాము, పి.మల్లికార్జునలు ఎన్నికయ్యారు.

చంద్రబాబునాయుడు అవినీతి మరకలు అంటకుండా బయటికి వస్తారు

- మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతరాయ చౌదరి

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కళాయణదుర్గం టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడుపై అవినీతి మరకలు వేయాలని వైకాపా ప్రభుత్వం అక్రమంగాకేసులు బనాయించి రిమాండ్‌లో ఉంచారని అయినా ఏ ఒక్కటి కూడా నిరూపించలేకుండా ఉన్నారని చంద్రబాబునాయుడు ఎలాంటి అవినీతి మరకలు లేకుండా బయటకు వస్తారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి అన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున ఆధ్వర్యంలోమసీదులో ప్రత్యేకప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉన్నం మాట్లాడుతూ.. ఈ చేతకాని ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఎలాంటి మచ్చ లేకుండా బయటకు వస్తారని, చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేమంగా బయటకు రావాలని ముస్లిం సోదరులు ఆయన క్షేమం కోసం ప్రార్థనలు చేయాలని, ప్రార్థనలు చేసిన ప్రతి ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుని మృతికి నివాళులు అర్పించిన ఉమా మహేశ్వర్‌నాయుడు

ఆర్థిక సాయం అందజేస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన మాజీ డీలర్ వెంకటేషులు అన్న కుమారుడు బిక్కి నాగేంద్ర ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన భౌతికదేహానికి టిడిపి నాయకులు ఉమా మహేశ్వరనాయుడు పూలమాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం చంద్రన్న స్ఫూర్తితో ఆర్థిక సాయంగా ఐదు వేలు అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మల్లాపురం తిమ్మప్ప మృతి పార్టీకి తీరని లోటు



నివాళులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళాయణదుర్గం టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మల్లాపురం తిమ్మప్ప మృతి పార్టీకి తీరని లోటుఅని ఉన్నం హను మంతరాయ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మల్లాపురం తిమ్మప్ప అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు. ఆయన భౌతికాయానికి మాజీ శాసనసభ్యులు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు మాజీ ఎంపిటిసి హనుమప్ప, ఎర్రిస్వామి, తిమ్మారెడ్డి, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాది పనుల గుర్తింపుపై గ్రామసభ

సమావేశం దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 06 ప్రభాతవార్త,

మండంలోని పడమటి కోడిపల్లి గ్రామ పచాయితీలో 2023-2024లో ఉపాదిహామిద్వారా పనులు చేపట్టేకార్యక్రమంకు గ్రామస్తులతో సచివాలయంలో బియఫ్‌టి వన్నూరుస్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ రామన్న,గంగాధర గ్రామ ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి రైతులకు అవసరమైన పనులను తమకుతెలపాలనిఅన్నారు.గ్రామాభివృద్ధికిపలుపనులనుప్రజలు సూచించారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుంటే అక్కడే గుడిసెలు వేస్తాము

చిలమత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలు చూపి పట్టాలు ఇస్తామని ఆ మేరకు శనివారం కలెక్టర్‌తో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ ఇచ్చిన హామీ మేరకు తాము శాంతియుతంగా ఆందోళన చేస్తున్నామని అయితే శనివారం జరిగే చర్చల్లో సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని గుడిసెలు పీకేసిన ప్రదేశంలో మరలా గుడిసెలు వేసుకుంటామని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, అధ్యక్షులు లక్ష్మినారాయణ, పైపల్లి గంగాధర్ అన్నారు. ఈ మేరకు శు క్రవారం తహశీల్దార్ కార్యాలయ ం ముందు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. పేదలు ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దపదపాలుగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నా దున్నపోతు మీద వాన కురిసినట్లు తహశీల్దార్ నాగరాజు వ్యవహరిస్తున్నారన్నారు. తనకు పేదలంటే లెక్కలేదని కాబట్టే గుడిసెలు పీకేశారన్నారు. జాయింట్ కలెక్టర్ వద్ద చర్చల అనంతరం తమ వైఖరి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాద శివరెడ్డి, మణిస్వామి, శివ, రహంతుల్లా, చందు, రియాజ్, అబ్బాస్, చరణ్, శీన, మంజు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

దీక్షలు చేపడుతున్న దృశ్యం

ఆత్మీయ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు

కాపు జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్‌చేస్తున్న వైకాపా శ్రేణులు

డి.హిరేహాళ్ అక్టోబరు 6 ప్రభాతవార్త

అందరికి అందుబాటులో ఉంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ ఆత్మీయ నాయకుడు మా కాపు రామచంద్రారెడ్డికి ఇవే మా జన్మది శుభాకాంక్షలంటూ వైకాపా శ్రేణులు జన్మదిని శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి, మార్కెట్‌యార్డ్ ఛైర్మన్

కాపుకు జన్మదిన సుభాకాంక్షలు తెలుపుతున్న ఖాశీంపీర

బోజరాజునాయక్, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి ల ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సఖ్యలో కర్ణాటక బళ్ళారి పట్టణంకు తరలివెళ్ళి ఎమ్మెల్యే ను కలుసుకుని కేక్ కట్‌చేశారు. ముందుగా ఎమ్మెల్యేను శాలవాలు, పూలమాలలతో సత్కరించి అనంతరం జన్మదిన వేడుకులకు కేక్ కట్‌చేసి జేజేలు పలుకుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆనందం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజాశేవకే అంకితమైన మాజననేతకు మరెవ్వరు సాటిరారని ఆయనకు ఎల్లప్పుడు ప్రజల ఆశీర్వాదం ఉండాలని వైకాపా నాయకులు కోరుకుంటూ కాపు జన్మదిన వేడుకల సందర్భంగా కొనియాడారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, రుద్రేష్, ఎంపీటీసీ సుజి మహేష్, విజయగౌడు, ధర్మేంద్రగౌడు, తొండ వెంకటేశులు, నల్లబండ్ల వండ్రప్ప, సురేష్‌యాదవ్, శింగాడి మంజునాథ, బోయ నాగయ్య, హోసగుడ్డం మంజునాథ, పులకుర్తి చంద్రశేఖర్, ఖాశీంపీర, శివారెడ్డి, ఎరిస్వామి, గన్నిగౌడ్, ఇమ్రాన్‌ఖాన్, శివ, రవిగౌడ, వెంకటేశులు తదితరులు ఉన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

విడపనకల్లు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి పెన్నయ్య శుక్రవారం తనిఖీ చేపట్టారు. కిసాన్ అగ్రి క్లీనిక్ దుకాణంలో స్టాక్ వ్యత్యాసం వుండడంతో ఆన్‌లైన్ స్టాక్ మరియు ఫిజికల్ స్టాక్ రికార్డులు సరిగా లేకపోవడంతో 3.80 లక్షల రూపాయలకు సంబంధించి ఎరువులు విక్రయించకుండా తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఫర్టిలైజర్స్ దుకాణంలో విత్తనాలు, పురుగుమందుల ధరల పట్టిక ప్రదర్శించడం లేదని గమనించారు. రైతులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఎంఆర్‌పి కన్నా ఎక్కవ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంట నమోదుకు ఈ నెల 10 చివరి తేదీ అని రైతులు తమ పంటలు నమోదు చేసుకుని ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బొలెరో వాహనం బోల్తా - ఒకరు మృతి

మృతి చెందిన నాగభూషణం

విడపనకల్లు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని పి.కొట్టాల పల్లి గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం బొలెరో వాహనం బోల్తాపడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బుక్కరాయసము ద్రం మండలం రేకులకుంట గ్రామానికి చెందిన నలువురు గొర్రెల వ్యాపారులు కర్ణాటక రాష్ట్రం కుంకంపల్లిలో గొర్రెలు కొనుగోలు చేసి తిరిగి 42వ జాతీయ రహదారిపై స్వగ్రామానికి అనంతపురం వైపు వస్తుండగా మండలంలోని పి.కొట్టాలపల్లి గ్రామం వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నాగభూషణం (50) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా వ్యాన్ డ్రైవర్, అందులో వున్న ముగ్గురు గాయపడ్డారు. వాహనం బోల్తాపడిన విషయం సమీప గ్రామస్తులకు తెలియడంతో వారు హుటావుటిన సంఘటనా స్థలానికి చేరుకుని 108కు సమాచారం అందించారు. మృతదేహాన్ని, క్షతగాత్రులను ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

దరఖాస్తు చేయుటకు, ఫీజు చెల్లించడానికి 20వ తేదీ వరకు గడువు

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరానికి చేరడానికి, ఫీజులు చెల్లించడానికి ఈనెల 20వ తేదీ వరకు గడువు ఉందని ఈ అవకాశాన్ని అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభ్యాసకుల కేంద్రం ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్, పాలిటెక్నిక్, 2 సంవత్సరాల ఐటీఐ, ఓపెన్ ఇంటర్ పూర్తి చేసినవారు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బిఆర్‌ఎఒయుఆన్‌లైన్.ఇన్ ద్వారా సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు సహాయ కేంద్రంలో వెరిఫై చేయించుకొని దరఖాస్తు ఫారమ్ కాపీను, ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఓపెన్ ఇంటర్, పదవ తరగతి మార్కుల జాబితా, కాస్ట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డుల కాపీలు కళాశాల సహాయ కేంద్రంలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. రెండవ, మూడవ సంవత్సరం ట్యూషన్ ఫీజును 20వ తేదీలోగా చెల్లించాలని ఇతర వివరాలకు సహాయ కేంద్రంలోగాని లేదా సెల్ నంబర్ 73829 29762 ద్వారా సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ వివరించారు.

కబ్జా నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి

- అర్ధరాత్రి జెసిబి పనులను అడ్డుకున్న సిపిఐ

జెసిబి పనులను అడ్డుకున్న సిపిఐ నాయకులు

హిందూపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలోని సిపిఐ కాలనీ సమీపంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కొందరు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్ డిమాండ్ చేశారు. గురువారం అర్ధరాత్రి సమయంలో సంబంధిత స్థలాన్ని జెసిబితో చదును చేస్తున్న విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు అక్కడికి చేరుకున్నారు. దీంతో ఆక్రమణదారులు జెసిబి వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయినట్లు వినోద్ తెలిపారు. ఇళ్లు లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని అధికారులను ఎన్నోమార్లు సిపిఐ కోరగా పట్టించుకోలేదన్నారు. రెవెన్యూ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కబ్జాదారులతో కొందరు అధికారులు కుమ్మక్కై లేఅవుట్లు వేసి ప్రభుత్వ స్థలాన్ని అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఇళ్లు లేని పేదలకు మద్దతుగా రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన కార్ య క్రమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

కబ్జా చేయబోయిన భూమి ఇదే

మళాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారిణి భ్రమరాంబికాదేవి

విడపనకల్లు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని మళాపురం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా వైద్యాధికారిణి భ్రమరాంబికాదేవి పాల్గొన్నారు. ముందుగా పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించారు. ప్రధానంగా గర్భవతులు, బాలింతలకు ఐసిడిఎస్ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహార వంటకాల స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిపి కరణం పుష్పవతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరంగా భావించాలన్నారు. ఇందులో భాగంగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం డ్రైడే కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భ్రమరాంబికాదేవి గ్రామంలో అనుప్రియ 12 సంవత్సరాల బాలిక డెంగ్యూ పాజిటివ్ కేసు నిర్ధారణ అయినందువల్ల ఆ ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మలేరియా అధికారి బత్తుల కోదండరాంరెడ్డి, జెడ్‌పిటిసిహనుమంతు, ఎంపిడిఒశ్రీనివాసులు, ఇఒపిఆర్‌డి సత్యబాబు, వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర, సూపర్‌వైజర్లు చిన్నకంబయ్య, మునెమ్మ, సిహెచ్ఒ ప్రమీలమ్మ, సర్పంచు అన్నపూర్ణమ్మ, పంచాయతీ సెక్రటరీ రమ్మ, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ గిరిబాబు, అంగన్‌వాడి, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబుకు స్కిల్ తెలుసు... జ"గన్"కు కిల్ తెలుసు...

- బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటంలో మేము సైతం....
- మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ - అరగుండు,అరమీసం తొలగింపుతో ఓ నాయీబ్రాహ్మణుడు నిరసన వ్యక్తం

రిలే నిరసనధీక్ష శిబిరంలో ఓ నాయీబ్రాహ్మణుడు అరగుండు, అరమీసం తొలగింపు చర్యలతో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, అక్టోబర్ 06 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం ప్రధాన లక్ష్యంగా యువతకు ఉపాధిగా నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో భాగంగా బాబుకు స్కిల్ మాత్రమే తెలుసని, ఉద్యోగ,ఉపాధి,రాజ్యాధికారం ఎలా చేపట్టాలో తెలియని జగన్‌రెడ్డి ప్రజలను " ఒక్క అవకాశం " అంటూ మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెట్టి ప్రస్తుతం రాజకీయంగా నియంత పాలన దిశగా పోలీసులను అడ్డుపెట్టుకుని జ"గన్" కిల్ మాత్రమే తెలుసన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు హేయంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ఉద్ఘాటించారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో తమ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఓ నియంతపై పోరాటంలో మేము సైతం అన్న నినాదంతో మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పర్యవేక్షణలో శాంతియుతంగా చేపట్టిన రిలే నిరాహారధీక్షలు 24వ రోజుకు చేరుకుంది. సదరు రిలే ధీక్షలలో నాయీబ్రాహ్మణులు వి.వెంకటరమణ, ఎం.సంజేష్, సూరి,మురళి,చౌడప్ప,మధు, ఆర్.మురళి,ఎర్రిస్వామి,సిద్ధు, అరవిందు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈక్రమంలోనే ఓ అభిమాని చంద్రబాబు పట్ల తన అభిమానంను చాటుతూ వైకాపా ప్రభుత్వం పాలన తీరులో బాబుపై అసత్య ఆరోపణలతో జైలుకు తరలించడ ం పట్ల నిరసన వ్యక్ త్రం చేస్తూ ఓ నియంతపై పోరాటంలో తన మద్ధతుగా అరగుండు, అరమీసం తొలగించి వినూత్నరీతిన నిరసన వ్యక్తం చేయగా స్థానిక తెదేపా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగి సంక్షేమంతో కూడిన విధ్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఓ ఆదర్శనీయుడుగా మన్ననలను పొందిన తీరులో ప్రస్తుత వైకాపా ప్రభుత్వ ముఖ్యమంత్రి జ"గన్"రెడ్డి ఓ సైకో తీరులో చంద్రన్న పట్ల కక్ష్య సాధింపు చర్యలతో ఆధారాల లేమిగా అక్రమ కేసులతో జైలుకు పంపిన తీరు హేయంగా ఉందన్నారు. చంద్రన్న జననేతగా మన్ననలతో 43యేళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలోని చరిత్రలో అవినీతి అక్రమాలు అని ఎరుగని నేపథ్యంలో ప్రస్తుత వైకాపా పాలనలోని ఓ నియంత ముఖ్యమంత్రి హోదాలో పలు నిందారోపణలతో సిబిఐ అధికార యంత్రాంగంచే దొర దొంగగా ముద్రించేయత్నంలో జైలు జీవితంను కల్పించిన తీరు ఆంధ్రప్రదేశ్ ప్రజల దౌర్భాగ్యంకు తార్కాణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల సమరంలో ప్రజలు ప్రస్తుత వైకాపాను రాష్ట్రంలో మట్టికరిపించి సైకో జగన్‌ను తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. సాయంత్రం ధీక్షాపరులకు తెదేపా శ్రేణులు కొబ్బరిబోండాంలను అందచేసి ధీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతినగర్ ప్రాంతంలో విధ్యుత్ సమస్యలను పరిష్కరించండి

- 32వ వార్డు వైకాపా కౌన్సిలర్ వై.సుధాకర్

విధ్యుత్ అధికారికి వినతిపత్రంను అందచేస్తున్న 32వ వార్డు కౌన్సిలర్ వై.సుధాకర్ తదితరులు.

గుంతకల్లు, అక్టోబర్ 06 ప్రభాతవార్త

తన 32వ వార్డు ప్రశాంతినగర్ ప్రాంతంలో విధ్యుత్ సమస్యల పరిష్కారంకు చొరవ చూపాలని వార్డు కౌన్సిలర్ వై.సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విధ్యుత్ కార్యాలయంలో అధికారులకు వార్డులోని విధ్యుత్ సమస్యల పరిష్కారంకై వినతిపత్రంను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వార్డు పరిధిలో విధ్యుత్ సరఫరాలో లోఓల్టేజ్ సమస్యతో ఇంట్లో టివిలు, ఫ్రిడ్జ్‌లు తరచూ మరమ్మత్తులకు నోచుకుంటుడటంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని, అలాగే ఆయా కాలనీలలో విధ్యుత్ స్థంబాలు శిథిలావస్థలో ఉండటంను గుర్తించి వాటి స్థానంలో నూతన స్థంభాల ఏర్పాటు చేయాలని, లోఓల్టేజ్ సమస్య పరిష్కారంకై ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని, ప్రజాసమస్యలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గోవిందు,జగదీష్,చాకలి సుధాకర్,భాషా,రమణ తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలన చేస్తున్న వైసీపికి ప్రజలే బుద్ధి చెప్పాలి

- వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు శాశ్వతంగా సమాధి కట్టడం ఖాయం
- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ

కియా కార్మికులకు బాబుతో నేను కరపత్రాలను అందిస్తున్న సవిత

పెనుకొండ, అక్టోర్ 6 ప్రభాతవార్త

అరాచక పాలన చేస్తున్న వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్పాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. శుక్రవారం పట్టణంలో మేము సైతం బాబు కోసం కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు, కార్యకర్తతో కలిసి ఇంటింటికీ కరపత్రాలను అందించారు.నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైసీపికి ప్రజలు సమాధి కట్టడం ఖాయమన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలోమాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజినేయులు, మాజీమండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, కురుభవాండ్లపల్లి మాజీ సరప్రంచు, మాజీ ఎంపిటిసి రమణమ్మ, సోమశేఖర్, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, త్రివేంద్రనాయుడు, మారుతిప్రసాద్, బబుల్‌రెడ్డి, గుట్టూరు శ్రీనివాసులు, దాదు, వాసుదేవరెడ్డి, ప్రకాష్, శేఖర్, సన, సురేష్, విజయ్ , వీర చిన్న, రాము, మద్దిలేటి, రంగనాథ, సురేష్, రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యన్ని కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం

ఉచిత మందులు అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్,అక్టోబర్ 6,ప్రభాతవార్త:

ప్రజారోగ్యన్ని కాపాడడమే ప్రభుత్వం యేక్క లక్ష్యము అని మున్నిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి,మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సుదరయ్య నగర్‌లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్‌చైర్మన్ ముఖ్య అతిధిగా పాల్గొని,ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్,కమిషనర్ మాట్లాడుతూ ఇటివలే ఇంటంటా సర్వే జరిపి,ప్రజల యేక్క ఆరోగ్య పరిస్థితుల యేక్క జాబితా ప్రకారం వైద్యులు,ప్రత్యేక వైద్యులచే వైద్య చికిత్సలతో పాటు,ఉచితంగా మందులను పంపిణి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్నిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి,డిప్యూటి డిఎంహెచ్ఓ సాల్మన్,వైస్ చైర్మన్ శంషాద్ బేగం,కంటి అప్తలమిక్ వైద్యులు ఉరుకుందప్ప,వైద్యులు చంద్రిక,గౌతమి, శ్వేత,ప్రియాంక,ప్రత్యేక వైద్య నిపుణులు ప్రసాద్ రెడ్డి,నీరజ,సురేష్ నాయక్,కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తం రెడ్డి,రమాదేవి, బాలం ఓబులమ్మ,కోటిరెడ్డి సుజాత,రమణమ్మ,వైసిపి నాయకులు బాలరెడ్డి, చాంద్‌భాషా,కత్తే పేద్దన్న,బాలం గోపాల్,వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమర్నాత్‌రెడ్డి,ఆశా కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,అంగన్వాడి టిచర్లు,మున్నిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం ప్రతి పల్లెలోను నిరసనలు,ఉద్యమాలు చేస్తాం

- మడకశిర టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న మడకశిర టిడిపి ఇన్‌చార్జ్

అమరాపురం,అక్టోబర్ 6,ప్రభాతవార్త:

రాష్ట్రం టిడిపి పార్టీ జాతియ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం ద్వారా ప్రతి పల్లెలోనూ నిరసనలు,ఉద్యమాలు, రిలే నిరాహారదీక్షలుచేసి ప్రజల్లో చైతన్యంతీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నామని టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.మండల పరిధిలోని బసవనపల్లి యందు రిలే నిరాహార దీక్ష,ఆలదపల్లి యందు మౌన దీక్షను గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ స

03ATP06_03ATP06.qxd 06-10-2023 PM 11:37 Page 1

పారదర్శకంగానే సీట్లు భర్తీ - ఉమ్మడి జిల్లాల డిసిఓ ఏ.మురళీ కృష్ణ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 16 గురుకుల పాఠశాలలో జరిగిన సీట్ల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని డా.బిఆర్.అంబేద్కర్ గురకుల పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ ఎ.మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలోని 1200 సీట్ల కోసం మెరిట్ ఆధారంగా తొలుత మొదటి విడత కౌన్సిలింగ్‌లో 782 మంది, రెండవ విడత కౌన్సిలింగ్‌లో 939 సీట్ల వరకు విద్యార్థులు జాయిన్ అయ్యారని, 3వ విడత కౌన్సిలింగ్‌లో 143 మంది సీట్లు కేటాయించడం జరిగిందని, మొత్తం 1082 సీట్లు పూర్తిగా మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. 3వ దశల్లోని కౌన్సిలింగ్ జరిగిన కూడా కొన్ని చోట్ల సీట్లు ఖాళీగాఉన్నాయని గుర్తించి, అడ్మిషన్ అవకాశం కోల్పోకుండా మిగిలిన 118 సీట్లను అప్పటికే డిసిఓ ఆఫీస్‌కు స్పందన/జేకెసి ద్వారా, వివిధ జిల్లాల మంత్రులు, స్థానిక శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజా సంఘాల ద్వారా నేరుగా తల్లిదండ్రుల నుంచి వచ్చిన సుమారు 2500 అప్లికేషన్‌ల నుంచి, పరీక్ష అటెండ్ అయ్యే మెరిట్‌కు దగ్గరగా ఉన్న విద్యార్థులకు అన్ని అర్హతలు ఉన్న విద్యార్థులకు సీట్లు కేటా యించడం జరుగిందన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, డబ్బు ప్రమేయమునకు అవకాశం లేదన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన, తీవ్రమైన అనారోగ్య సమస్యలున్న తల్లిదండ్రుల పిల్లలు, కులా ంతర వివాహాలు చేసుకున్న తల్లిదండ్రుల పిల్లలు, ప్ర మాద వశాత్తు ప్రాణాలు కోల్పోయిన తల్లిదండ్రుల పిల్లలు అర్హత ప్రమాణాలు సడలించి తక్కువ మార్కులు వచ్చిన వారికి పరీక్ష రాయని విద్యార్థులకు, వారికి ఉన్న ప్రత్యేక పరిస్థితి మేరకు కలెక్టర్, గురుకుల సెక్రెటరీ అను మతి తోనే ఇటువంటి ప్రత్యేక పరిస్థితులు విద్యార్థులకు 50 వరకు సీట్లు కేటాయించడం జరిగిందే తప్ప ఇతరులకు కాదు అన్నారు. అలా కాకుండా అవకతవకలు జరిగినట్టు ఆధారాలు చూపెడితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

డిసిఓ ఏ.మురళీ కృష్ణ

సమగ్ర శిక్షలో పని చేసే ఉద్యోగులకు జీతాలు ఇవ్వరా..?

- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న 26000 మంది ఉద్యోగులకు జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెల జీతాలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ విమర్శించారు. సమగ్ర శిక్ష పరిధిలో 3584 మంది క్లస్టర్ మొబైల్ రిజర్వ్ టీచర్స్, 4500 మంది పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్‌లు, 680 మంది ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, 680 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్స్, 427 మంది మండల స్థాయి అకౌంటెంట్స్ 14000 మంది కెజిబివి సిబ్బంది, 1200 మంది ఐఇఆర్‌పిలు, 350 మంది సమగ్ర శిక్ష ఆఫీస్ సిబ్బంది, 680 మంది మెసెంజర్లు, విద్యాశాఖ అధికారుల కార్యాలయాలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉ ద్యోగులకు జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో జీతాలు చెల్లించక పోవడం తీవ్ర ఇబ్బందు లు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు తెలిపారు.

నల్లపల్లి విజయ్‌భాస్కర్

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తోంది - ఆలం నరసానాయుడు

నార్పల రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు తోడుగా 24వ రోజు నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు అధ్యక్షతన రిలేనిరాహారదీక్షలో శుక్రవారం మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరుస్తూ ప్రజాస్వా మ్యానికి తూట్లు పొడిచారన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేయించి జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ప్రజా ఆగ్రహంతో వైసిపి పార్టీని నామరూపాలు లేకుండా చేసేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యల్లనూరు మండల నాయకులు జంగంపల్లి సర్పంచు కుళ్లాయప్పనాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ శివకుమార్, వాసాపురం హరినాథ్, బుక్కరాయ సముద్రం మండల నాయకులు కేశన్న, క్లస్టర్ ఇన్‌చార్జ్ నరేం ద్రకుమార్ యాదవ్, ఎస్‌సి సెల్ రాజు, శేషయ్య, శింగనమల నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మసూల్ చం ద్రమోహన్, బిసి సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూరు పెద్దన్న, పిట్లు రంగారెడ్డి, జాఫర్, రాఘవ నాయుడు, చంద్రబాబు, పిఎల్ లక్ష్మినారాయణ, రాజన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న టిడిపి నాయకులు

పల్లె నిద్ర కరపత్రాలు విడుదల

నార్పల రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని క్రాసింగ్‌లో మాదిగల ఆత్మగౌరవ పల్లె నిద్ర కార్యక్రమ కరపత్రాలను శుక్రవారం ఎంఆర్‌పిఎస్ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజినేయులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు ఆదేశాల మేరకు మాదిగల ఆత్మగౌ రవ పల్లె నిద్ర కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మాదిగలను చైతన్య పరుస్తూ అణగారిన కులం ఎస్‌సి వర్గీకరణ కోసం, దళిత జాతి ఐక్యత కోసం దళిత సమస్యలకు మేము అండగా వుండామని భరోసా కల్పిస్తామన్నారు. మాదిగ జాతి అభివృద్ధి చెందడానికి చదువు, విద్య ప్రధాన ఆయుధాలన్నారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమం చేస్తూ మాదిగల సమస్యలు తెలుసుకుని న్యాయం చేయుటకు దాసరి సువర్ణరాజు చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మిద్దె శివయ్య, శింగనమల నియోజకవర్గం అధ్యక్షులు పెద్దకాళ్ల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్టీ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోండి

- ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ డిమాండ్

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎస్టీ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ అవినీతి అక్రమాలను అరికట్టి వారి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్ బండారు కదిరె ప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజినేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు తాగునీ టి వసతి లేక ఇప్పటికి బోరు నీళ్ళు తాగుతున్నారు. వసతి గృహంలో మౌళిక వసతుల్లో పాఠశాలకు కాంపౌడు వాల్ లేదు, విద్యార్థులకు పెట్టే భోజనం మెను ప్రకారం పెట్టెడంలేదు అనేక సమస్యలు ఉన్నాయి, జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పాఠశాలలోనే ఇన్ని సమస్యలు ఉంటే మారు మూల పల్లేల్లో ఉండే పాఠశాలల పరిస్థితులు ఏమిటి ఇలాంటి సమస్యలు ప్రజాప్రతినిదులు, అదికారులకు కనిపించవా ఇప్పటికైనా పాఠశాలను సందర్శి ంచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బండారు కదిరెప్ప, రామాంజి నేయు లు, ఎంఎస్పీ మండల అధ్యక్షులు శ్రీరాములు, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు తదితిరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీలో పాల్గొన్న నాయకులు

రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడు

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

వడ్డెరల ముద్దుబిడ్డ, రేనాటి వీరుడు తొలి స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా శుక్రవారం తన స్వగృ హం లో వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దళవాయి వెంకట్ నారాయణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అంగన్‌వాడీ అధ్యక్షురాలు దలవాయి రమాదేవిలు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డే దళవాయి వెంకటనారాయణ మాట్లా డుతూ.. తొలి స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చిర స్మర ణీయుడని బ్రిటీష్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగు బాటుచేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాల వాడ నరసింహారెడ్డికి అంగరక్షకుడిగా, సైన్యాధ్యక్షుడుగా ఓబన్న విరోచిత పోరాటం చేశాడని, ఆయన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. వడ్డే ఓబన్న స్ఫూర్తితో వడ్డెరలందరూ ఐక్యమత్యంతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం యువజన నాయకులు వెంకటేష్ అలకుంట లత, వడ్డె రాము, మల్లెల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని సచివాలయం 3 అనంతసాగర్ కాలనిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచు పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి 383 మంది పాల్గొన్నారు అందులో 215 మందికి వివిద అనారోగ్య సమస్యలకు వైద్య పరిక్షలు నిర్వహించారు ఇందులో 17 మందిని అనంత పురం గవర్నమెంట్ ఆసుపత్రికి రెఫర్‌చే శారు. ఈ కార్యక్రమంలో పార్వతి తోపాటు వైస్ సర్పంచు వరలక్ష్మి, ఎంపీటీసీ రాజేశ్వరి, వైసిపి నాయకులు సూర్యనారాయణ, హరింద్ర, మండల పత్యేక అదికారి శ్రీదేవి, జిల్లామలేరియా అదికారి ఓబులు, ఎంపిడిఓ తేజోత్స్న ,తహ శీల్దార్ రమాదేవి, ఈఓఆర్‌డి దామోదరమ్మ, మండల వైద్యాదికారి తాహీరు న్నిశా, సిహెచ్‌ఓ మోహన్ రావు, ధనుంజయ్య, చిన్న పిల్లల డాక్టర్ శ్రీనివాస్, జనరల్ ఫిజీషియన్ నిపునులు డాక్టర్ ఇందిరా, పంచాయితీ సెక్రటరీ సాదిక్, వైద్యసిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

వైద్యసిబిరంలో పాల్గొన్న వైద్యసిబ్బంది

ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ ఆర్ట్స్ డీగ్రీ కళాశాల నూతన కమిటీ ఏర్పాటు

అనంతపురం క్లాక్‌టవర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త: విద్యార్థి సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నూతన కమిటీని, బాలుర కమిటీ, గర్ల్స్ కమిటిని శుక్రవారం నాడు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎస్ఎఫ్ఐ సమన్వయకర్తగా బసవరాజ్, కార్యదర్శిగా భీమేష్, అధ్యక్షుడిగా జి.ప్రవీణ్, సహాయకార్యదర్శిగా రంగస్వామి, అజయ్, ఉపాధ్యక్షులుగా రాఘవ, గౌస్‌ను కళాశాల కమిటీ అధ్యక్షులుగా 20 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అనంతపురం నగరం నాయకులు శివ, జిల్లా ఉపాధ్యక్షులుగా సిద్ధూ, తరిమెల గిరి మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రభుత్వ విద్యను సిర్వీర్యం చేశారని అన్నారు. వసతి దీవేన, విద్యాదీవెన విధులు పెండింగ్లో పెట్టి విద్యార్థుల చేత ఫీజులు కట్టించే దుస్థితికి రాష్ట్ర ప్రభుతకవం దిగజారిందని అవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ పేరుతో డిగ్రీ విద్యను సర్వనాసాశనం చేశారని అన్నారు. నాలుగేళ్ల అనార్స్ డిగ్రీ వల్ల విద్యార్థులు విద్యకు దూరమచ్చే పరిస్థితులు నెలకోన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చినటువంటి జాతీయ నూతన విద్యా విధానాన్ని మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ప్రవేశపెట్టి విద్యార్థుల గోంతు కోశారన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఆర్ట్స్ కళాశాలలో బాలికలు బాలుర కళాశాల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో పేద్దఏత్తున డిగ్రీ కళాశాల సమస్యలపై ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు విజయ్, అజయ్, సురేష్, భార్గవ్, గౌస్, సాయికు మార్, చంద్రశేఖర్, కిషోర్, పవన్, రవి, కళ్యాణ్, మహి, మానస, ఆదిలక్ష్మి, కజిమా తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నుకున్న దృశ్యం

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థికి స్కాలర్‌షిప్ మంజూరు

విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందజేస్తున్న కెనరాబ్యాంకు మేనేజర్ ఎం.రమేష్

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూలులో 5వ తర గతి చదువుతున్న ఎం.పా వని ఉత్తమ ప్రతిభ కనబర్చి నం దు కు కెనరాబ్యాంకు మేనేజర్ ఎం.రమేష్ శుక్రవారం 2,500 రూపాయలు స్కాలర్‌షిప్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆ యన విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి తమ భవిష్యత్తు కు ఉజ్వల బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ డాక్టర్ శివశంకర్‌రెడ్డి, కెనరాబ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ వనితారెడ్డి, బ్యాంకు సిబ్బంది గౌరి శంకర్, రాజేష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల పంపిణీలో కుట్ర పన్నుతున్న ప్రధాని నరేంద్ర మోదీ

- చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం - మోదీ దిష్టిబొమ్మ దగ్ధం విఫలయత్నం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్

అనంతపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

కృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగితే సహించేది లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆ పార్టీ నాయకులతో కలిసి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనానికి విఫలయత్నం చేశారు. కృష్ణా జలాల పంపిణీలో ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీల నికరజలాలు కేటాయించగా అందులో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలం గాణకు 299 టీఎంసీలు కేటాయించారని ఈ నిర్ణఆన్ని బచావత్ ట్రిబ్యూనల్ సహా కృష్ణా జలాల కమిటీ అంగీ కరించిందన్నారు. కొత్తగా మరోసారి బ్రిజేష్ ట్రిబ్యూనల్ కమిటీ ఏర్పాటు చేసి ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం చేసి తెలం గాణలో నరేంద్రమోదీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడని ఏకరువు పెట్టారు. అదే జరిగితే ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటాయని నాగార్జున సాగర్ కుడి ఎడమ కాలు వల కింద 15 లక్షల ఎకరాల ఆయకట్టు, కృష్ణా డెల్లా పరిధిలో 13 లక్షల ఎకరాలు, రాయలసీ మలో రెండు లక్షల ఎకరాలు మొత్తం 30 లక్షలెకరాలు బీడుబారే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తలొగ్గడమేనని విరుచు కుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉన్న ఈడి కేసుల నేపథ్యంలో బెయిల్ రద్దుఅ వుతుందనే భయంతోనే బిజెపికి ఊడిగం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టారని ఎంపికి అన్యాయం జరిగితే సహించేది లేదని జగదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ దిష్టి బొమ్మను ర్యాలీగా తీసుకెళ్లి దగ్ధం చేసే క్రమంలో ఒకటో పట్టణ సిఐ రామ సుబ్బయ్య, రెండో పట్టణ సిఐ గణష్ సిబ్బందితో కలిసి సిపిఐ నాయకులను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహా య కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, నియోజకవర్గ అధ్యక్షులు కార్యదర్శిలు వేణు, వెంకట్‌నాయక్, కోశాధికారి వినోద్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు మణి, మల్లయ్య, మహ్మద్, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పోలీసులతో మాట్లాడుతున్న దృశ్యం

సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలను చెల్లించండి- ఆపస్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలోపని చేసుత్న్న సిఆర్‌పిలు, ఐఇడి కోఆర్డినేటర్స్ ప్రత్యేక అవసరాల సిబ్బంది, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, ఆర్ట్ టీచర్స్, పిఈటీలు, ఉన్నత పాఠశాలలో పని చేసే వాచ్‌మెన్‌లు దాదాపుగా 25వేల మందికి జులై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ అవసరాల నిమిత్తం అప్పులు చేసుకుని ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కావున సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంనటే జీతాలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ నెల ఆరవ తేది అయినా కూడా చాలా మందికి జీతాలు పడక బ్యాంకుల లోన్స్ ఈఎంఐలు అదనపు చార్జీలమోత, కుటుంబ పోషణను చాలా క్లిష్టమైన పరిస్థితిలో ఉద్యోగులు ప్రతి నెలా ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు, ఔట్‌సోర్సింగ్ వారికి, కాంట్రాక్టు ఉద్యోగులకు ఒకటవ తేదినే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం, సత్యసాయి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కళ్యాణి, ఎరి స్వామి, అమరా చంద్రబాబు, సురేష్, రాజేంద్ర ప్రాసద్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఆపస్ నేతలు

ఘనంగా వడ్డె ఓబన్న వర్ధంతి వేడుకలు

- నివాళులు అర్పించిన వడ్డెర సంఘం నాయకులు

అనంతపురం సిటీ, అక్టోబర్ 6 ప్రభాతవార్త

తొలితరం స్వాతంత్ర్య సమరయోధులు వడ్డె ఓబన్న వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిరన్వహించారు. నగరంలోని రుద్రం పేట వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నేత మల్లెల వేణుగోపాల్ హాజరై వడ్డే ఓబన్న సేవలను కొనియాడారు. వడ్డె ఓబన్న జయంతిని, వర్ధంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నేతలు కుంచెపు లక్ష్మినారాయణ, రామాంజినేయులు, రమణ, సంజీవులు, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బి:ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వడ్డెర సంఘం నేతలు

జీతాలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోండి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఉపాధ్యాయ సమస్యలపై ఏపిటిఎఫ్ ప్రాతినిధ్ యం జిల్లాలోని వందలాది మంది ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాలు పెండింగ్ ఎంటిఎస్ ఉపాధ్యాఉల జీతాలపెండింగ్, ఎంఆర్‌సి సిబ్బంది జీతాల పెండింగ్, చివరికి జీతాలు ఇచ్చేటువంటి మండల విద్యాశాఖ అధికారు లజీతాల పెండింగ్, ఇతర ఉపాధ్యాయుల సమస్యలపై ఏపిటిఎఫ్ అనంత పురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ బి.నరసింహులు జిల్లా అధ్య క్షులు రాయల్ వెకంటేష్, జల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ అసోషి యేట్ కార్యదర్శి బి.హనుమప్ప, రాష్ట్ర కౌన్సిలర్లు సర్కార్ వలి, రమణ, తిప్పేస్వామి, జిల్లా నాయకులు వన్నప్ప, మహేష్, హనుమంతు శ్రీనివా సులు తిప్పేస్వామి, వెంకటనారాయణరెడ్డి, రామమూర్తి, నజీర్ అహ్మద్, చిదంబర్‌రెడ్డి, ఓబులేసు, ఆంజినేయులు తదితరులు జిల్లా విద్యాశాఖ ఏడి కృష్ణయ్యకి వినతిపత్రం అందజేస్తూ సమస్యలను విన్నవించడంజరిగింది. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు.

ఏడికి వినతిపత్రం అందజేసి సమస్యను వివరిస్తున్న దృశ్యం

.పేదవారికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎంపిటిసి సభ్యులు దూదేకుల షకీలా

గార్లదిన్నె, అక్టోర్ 6 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో 1వ సచివాలయ పరిధిలోని జగన్న విలేజ్ క్లీనిక్‌లో ఏర్పాటు చేసినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి తహశీల్దారు ఉషారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమంలోఎంపిటిసి సభ్యురాలు దూదేకుల షకీరా మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేస్తూ రోగులను గుర్తించి వారికి సంబంధిం చినటువంటి వైద్యులచే నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరికీ సమీపంలోని జగనన్న క్లీనిక్ సెంటర్లలో మండల, స్పెషల్ వైద్యాధికారులచే రోగులకు వారికి సంబంధించిన టువంటి మందులను అందజే యడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆం ర్‌సిపి మండల కోఆప్షన్ సభ్యులు బాబా యూనిస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బృందావన రామాంజినేయులు, ఎగువపల్లి శ్రీనివాసులు, పప్పు, మాబు, చీమల కేశవయ్య, విఆర్ఓ నాగ ప్ప, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, వాలెంటీర్లు, గ్రీమణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నాణ్యమైన ఆహారాన్ని పరిశీలిస్తున్న ఎంపిటిసి సభ్యులు దూదేకుల షకీరా

జాబ్ మేళాకు హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర శిక్షణ నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో కళాశాల సిడిసి వారి సంయుక్త నిర్వహణలో స్థానిక అనంతపురం లోని శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి 14 రకాలైన పెద్దపెద్ద పారిశ్రామిక కంపె నీలు కళాశాలకు విచ్చేశాయి. ఈ సమావేశానిక

04ATP06_04ATP06.qxd 06-10-2023 PM 11:28 Page 1

వైసిపిని గద్దె దింపుదాం

- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - 24వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు - రిలే దీక్షా శిబిరాన్ని సందర్శించిన పరిశీలకులు రమణారెడ్డి

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదామని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం రాంనగర్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సాగుతున్న రిలే నిరాహార దీక్షలు 24వ రోజు కూడా కొనసాగాయి. అనంతపు రం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, అనంతపురం అర్బన్ పరిశీలకులు రమణారెడ్డితో కలిసి దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కక్ష సాధింపుతోనే చంద్రబాబును జైలుకు పంపారన్నారు. 370 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారని, చివరకు 27 కోట్ల అవినీతి జరిగిందని సిబిఐ కోర్టుకు తెలిపారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతికి తావేలేదని, ఈ సెంటర్‌ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల మందికి శిక్షణ ఇచ్చారని అందులో 80 వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు.

ప్రతి కేంద్రంలోను కోట్లాది రూపాయల పరికరాలు వున్నాయని వాటిని పరిశీలించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కక్ష సాధింపు దోరణి ప్రజాస్వామ్యంలో మంచిదికాదని, ఇప్పటికైనా తప్పు తెలుసుకుని బేషరతుగా విడుదల చేయాలని పేర్కొన్నారు. పరిశీలకులు రమ ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు అంటిన అవినీతి బురదను, అందరికీ అంటించాలని చూస్తున్నారని, కేవలం కుట్రతోనే చంద్రబాబును జైలుకు పంపా రని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధ ంగా వున్నా రని పేర్కొన్నారు. అనంతరం ఆయన సెకండ్ రో డ్డు, 45వ డివిజన్‌లో చంద్రబాబు అక్రమ అరెస్ట్ అంశాన్ని ప్రజ ల్లోకి తీసుకెళ్లడానికి ఇంటింటికి కరపత్రాలు అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోజు దీక్షలో తెలుగునాడు విద్యార్థి సంఘం నాయకులు ధనుం జయ నాయుడు, లక్ష్మీనరసింహ, బండి పరశురాం, ఓబుల్‌రెడ్డి, భరత్ చౌదరి, కప్ప ల నరేష్, శివకుమార్, ప్రశాంత్, సాదిక్, గుండప్ప, ఆలం నరసా నాయుడు, తలారి ఆదినారాయణ, దేవల్ల మురళి, బుల్లె శివబాల, సరిపూటి రమ ణ, నారాయణస్వామియాదవ్, రాజారావు, సుధాకర్‌యాదవ్, జెఎం బాష, బొమ్మినేని శివ, లింగారెడ్డి, నెట్టెం కొండయ్య, ముక్తియార్, గోల్ల సుధాకర్ నాయుడు, బోయపాటి బాలప్ప, డైమండ్ రఫి, ఎస్ఎం బాష, వడ్డే మురళి, గంగవరం అంజి, ఉప్పర శీన, తెలుగు మహిళలు బండి ఆదిలక్ష్మి, అంజలి, కవిత, అలివేలమ్మ, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

గుప్పుమన్న గంజాయి సాగు

- పట్టుకున్న పోలీసులు - పూలపల్లిలో రెవెన్యూ, పోలీస్‌శాఖ, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పరిశీలన

అగళి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో గంజాయి సాగు గుప్పుమంది. అదే గ్రామానికి చెందిన రంగారెడ్డి తన మొక్క జొన్న పొలంలో అంతర పంటగా అక్కడక్కడ గంజాయి మొక్కలను సాగు చేయడంతో విష యం తెలుసుకున్న సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ లావణ్య, ఎఎస్ఐలు శ్రీరా మలు, బషీర్, సదరు గం జాయి సాగు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేయ డంతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరకెజి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సురేస్‌బాబు తెలిపారు. రంగారెడ్డి పొలా న్నంతా సిఐ సురేష్ బాబు కలియ తిరిగారు. ఇంకా ఎక్కడైనా ఇలా గంజాయి సాగును చేస్తున్నా రా అని ఆరాతీశారు. గత 25 ఏళ్లు క్రితం గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి గతంలో పట్టుబడ్డారు. 25 ఏళ్ల అనంతరం పూలపల్లి గ్రామంలో మొక్క జొన్న పంటలో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్న విషయాన్ని గుట్టుగా పోలీసులు రట్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని తహ శీల్దారు జమా నుల్లాఖాన్, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఆర్ఐ గుర్రన్న, విఆర్ఓ మంజుళ, హార్టికల్చర్ అసిస్టెంట్ వసంత్ నాయక్, ఏఓ శేఖర్‌నాయక్ తదితరులు స్వాధీనం చేసుకున్న పంటను పరిశీలించి పంచ నామా చేశారు. రంగారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. గం జాయిని స్వాధీనం చేసుకోవడంతోపాటు గంజాయి సాగు చేసిన వ్యక్తిని రిమాండ్‌కు తరలిం చనున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనను పునరా వృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

గంజాయి సాగును పరిశీలిస్తున్న సిఐ సురేష్‌బాబు తదితరులు

గంజాయిని స్వాధీనం చేసుకున్న సిఐ, ఎస్ఐలు

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

కదిరి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని నిజాంవలి కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో ముందడుగు వేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దివంగత నేత వైఎస్ ఆర్ చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరంగా మారిందో ఆ స్థాయి లోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యాన్ని పేదల ఇంటి వద్దకే చేరుస్తున్నామన్నారు. 100 0 రూపాయలు పైబ డిన ప్రతి జబ్బును కూడా ఆరో గ్య శ్రీలో చేర్చామని ఈ సం దర్భంగా ఆయన గుర్తు చేశారు. వైద్య సిబ్బంది కుటుం బాల పరి స్థితి ముందుగానే తెలు సుకుని వైద్య సౌకర్యాలు కల్పిస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్‌చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, కౌన్సిలర్లు, వైద్యాది కారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిరుపేదలకు వరం

- మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త: మండల పరిధిలోని వి.ఆగ్రహారం గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమం నందు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మునిస్వామి, తహశీల్దార్ రమేష్ బాబు, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, జెసిఉస్ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి ఈరన్న, సీనియర్ నాయకులు సిద్దప్ప, రాజు, ఎంపిటిసి లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ఆరోగ్య పరంగా సేవ చూయాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి ప్రజలు పౌష్టిర ఆహారాన్ని తీసుకోవడం ద్వారా వచ్చే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం కిట్లను ఎమ్మెల్యే , అధికారుల సమక్షంలో మహిళలకు పంపిణి చేశారు. ప్రతి నిరుపేద కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, అంగ న్వాడి, ఆశా వర్కర్లు, స్థానిక వైకాపా నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కిట్లు పంపిణి చేస్తున్న దృశ్యం

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వం లక్ష్యం

- మంత్రి ఉషాశ్రీ చరణ్

వృద్ధులకు కళ్ళ జోడు అందజేస్తున్న మంత్రి

కిట్లను పంపిణి చేస్తున్న మంత్రి

కంబదూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త: ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హ న్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రంం రాష్ట్రంలోని ప్రతి పేదవారికి రక్షగా ఉంటుందని మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. కంబదూరు మండల పరిధిలోని మర్రిమాకులపల్లి గ్రామంలో శుక్ర వారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య బృందం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలను ప్రారంభించి అన్ని గ్రామాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు, చికిత్సలు అంది స్తున్నామన్నారని తెలియజేశారు. అనంతరం మంత్రి వైద్యులతో కలసి ప్రజలతో మమేకమై ప్రజల ఆరోగ్య సరిస్థితులను గూర్చి అడిగి తెలుసు కున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించి, వైయ స్ఆర్ కంటి వెలుగు కింద కళ్ళ జోడును పంపిణి చేసి ఆరోగ్య సురక్ష పత్రా లను అందజేశారు. గర్భిణి స్త్రీలకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను మం త్రి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వైద్యా దికారులు పాల్గొన్నారు.

రాబోయే కాలంలో మరింత కష్టపడుదాం

- మనం ఏం చేశామో ప్రజలకు వివరిద్దాం

- ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ

సోమందేపల్లి, అక్టోబర్ 6ప్రభాతవార్త

వైఎస్ఆర్ సిపి నాలుగు న్నరేళ్లుగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పెను కొండ ఎమ్మెల్యే మాలగు ండ్ల శంకర్ నారాయణ అన్నారు. శుకవారం మండల కేంద్రం లోని లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వైనాట్ 175 జగ నన్న పాలన, జేసిఎ శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగాప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీ నర్లు, గృహ సారథులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అన్న నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లాలని ఈ నాలుగు న్నరేళ్లలో తాము చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, వారికి చేకూరుతున్న లబ్ది వివరాలను వివరించాలన్నారు. గతంలో ప్రభుత్వాలకు భిన్నంగా జగన్ జనరంజక పాలన అందిస్తున్నారని వారికి గుర్తు చేయాల న్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి డిసి అశోక్, ఎంపిపి గంగమ్మ వెంకట రత్నం, వైస్ సర్పంచు వేణు, కన్వీనర్ నారాయణరెడ్డి, ఎంపిటిసిలు, కోఆ ప్షన్ మెంబర్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అర్హులకు చేరువ చేయాలి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, అక్టోబర్ 6 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని, ఆ దిశగా అన్ని విభాగాల అధికారులు దృష్టి సారించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యం, స్థాయి సంఘాల సమావేశం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధిలో సంక్షేమ పథకాలతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. విద్య, వైద్యం, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు తీసుకొస్తున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు నిర్లక్ష్యం లేకుండా పని చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ జడ్పిసిఇఓ కేతన్‌గార్గ్, డిప్యూటీ సీఈఓ లలితా బాయిలతోపాటు జడ్పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన సైకో జగన్

- చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రతి వర్గాన్ని బాధించాయి - చేనేత నేతన్నలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- నేతన్నలకు ఆపన్న నేస్తం ఇచ్చిన పార్టీ టీడీపీ - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుంగలోకి తొక్కుతున్నారని, టిడిపి నియో జకవర్గ ఇన్‌చార్జ్ , మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద నేతన్నల కుటుంబాలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కందికుంట వెంకట ప్రసాద్ హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసన చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టాలని అందులో భాగంగా రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతిరోజు వివిధ వర్గాలు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మద్దతు తెలపడం గొప్ప విషయం అన్నా రు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతు న్నారన్నారు. ఆ వర్గాల అభివృద్ధి కోసం వారి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చి న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. చేనేత నేతన్నల గురించి జగన్ పెద్ద ఎత్తున మాట్లాడుతున్నారని, నేతన్న నేస్తం ఇస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఈ పథకం ద్వారా ఎంత మంది బాగుపడ్డారో, సంఖ్యాశాస్త్రం ప్రకారం స్ట్రాటజీ తీసుకొచ్చి ప్రజల్లోకి వస్తే బాగుంటుందని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిందించాల్సిన అవసరం ఉందని గతంలో నేషనల్ అక్వా డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా పెద్ద ఎత్తున ముడిసరుకులను సబ్సిడితో ఇచ్చే వారని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పోరేషన్‌ను మూసివేశారని ఆరోపించారు. నేతన్నలకు ఉన్న ఏకైక ఆపన్న హస్తం కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మూసివేసిన పరిస్థి తులు ఏ ఒక్కరు మర్చి పోలేదని ఈ విషయాన్ని ప్రజానీకం గుర్తు పెట్టుకోవా లన్నారు. సబ్సిడి ఇవ్వకపోగా పేదలు ఆధారపడే వృత్తి భారతదేశంలో వ్యవ సాయం తర్వాత పెద్ద ఎత్తున ఆధారపడి జీవించే వృత్తి చేనేత వృత్తి అని సబ్సిడిని తొలగించి జీఎస్‌టిని తీసుకురావడం అనేది రాక్షసత్వం కాదా అని ప్రశ్నించారు. పొట్టకూటి కోసం పనిచేసే కార్మికులకు, నేసినటవంటి బట్టలు కూడా మార్కెట్ చేసుకోవాల ంటే కొంత మంది వ్యా పారుల దగ్గర డెబ్బలు తినాల్సిన దుస్థి తి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఒడిదుకులు ఎదుర్కొంటూ మార్పులు తీసు కురావాలన్న ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు రాలేదని మండి పడ్డారు. నేతన్న కార్మి కులను ఆదుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి ఆపన్నహస్తం ఇచ్చి న పార్టీ తెలు గుదేశం పార్టీ అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు అనేది ప్రతి వర్గాన్ని బాదించాయని, వేదించా యని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చేతి వృత్తులు భవన నిర్మాణ కార్మికులు, రైతాంగం పలు మార్లు కరెంటు చార్జీలు పెంచి వినియోగ దార లతోపాటు పలు వర్గాలు వైకాపా ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారని, నాలుగున్నర సంవత్సరాలుగా మౌనంగా బాధలు బరిస్తున్న ప్రజలు వారి తరుపున గళాన్ని వినిపిం చడానికి ప్రజాక్షేత్రంలోకి వచ్చిన చంద్రబాబును భరించలేని సైకో ముఖ్య మంత్రి అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. చంద్రబా బును అక్రమంగా అరెస్టు చేసి టీడీపీ శ్రేణులను నిర్వీర్యం చేయాలని చూస్తు న్నారని మరింత ఉత్సాహంతో పోరాడుతామని జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, చేనేత నేతన్నలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో కందికుంట, చేనేత నేతన్నలు

మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

మనసున్న మారాజు జగనన్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 6 ప్రభాతవార్త

పేదలకు సంక్షేమ పథకాలు అందించటంలో మనసున్న మారాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. అదికారు లు, ప్రజాప్రతినిదులతో కలసి ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం నుంచి పొందిన లబ్దిపత్రాలను వివరించి అందజేశా రు. స్థానికంగా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. వాటిని పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. రాష్ట్రాన్ని సొంత కుటుంబంలా చూసుకుంటూ పరిపాలన సాగించిన వారిలో ఆనాడు దివంగ తనేత మాజి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఒక్కరైయితే నేడు వైయస్ జగన్మోహ న్‌రెడ్డి మరొకరు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఊరూర చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశి వారెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, వైస్ఎంపీపీ రామ్‌గోపాల్, ఎంపిడిఓ తేజోత్స్న, ఎంపిటీసీ కాలవ వెంకటల క్ష్మి, సర్పంచు పార్వ తి, జెసీఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరె డ్డి, ముత్యాలు శీనా, పురు షోత్తం, పూల నారాయణ స్వామి, మా జి సర్పంచు నారాయణ స్వామి, సాకే లక్ష్మినారాయణ, రంగా(రా యల్), మండల కన్వీనర్ నరేష్, డీలర్ భాస్కర్, రంగా, తోపాటు వివిధ శాఖల అదికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

గడపగడప కు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి-ఎస్‌పి అశోక్

మడకశిర అక్టోబర్ 06 ప్రభాతవార్త; విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని తీసుకొని ఎదగాలని కర్నాటక రాష్ట్రం తుమకూరు జిల్లా ఎస్‌పి అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం మడకశిర మండలపరిధిలోని నీలకంఠాపురం ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వాతంత్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు కీ॥శే॥ స్వర్గీయ శ్రీరామరెడ్డి 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తుమకూరు జిల్లా ఎస్‌పి అశోక్, మున్సిపల్ కమీషనర్ అశ్విజలు శ్రీరామరెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లా డుతూ స్వాతంత్ర సమరయోధులు దివంగత శ్రీరామరెడ్డిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. శ్రీరామరెడ్డి జయంతి సందర్భంగా విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండడం ఎంతో ఆనందదాయకమని అందుకు ఉదాహరణగా దక్షిణాఫ్రికాలో 27 సంవత్సరాలు జైలులో మగ్గిన నెల్సన్ మండేలా 1994లో ఆ దేశానికి అధ్యక్షుడు అయిన సందర్భంగా నల్ల వాళ్లు తెల్ల వాళ్ళ మధ్య వర్ణ వివక్షతో ఘర్షణలు జరుగుతున్న సందర్భ ంలో నెల్సన్ మండేలా తొలిసారిగా ప్రపంచదేశాల ఫుట్బాల్ క్రీడాకారులను పిలిపించి అంతర్జాతీయ పోటీలను నిర్వహిస్తూ ప్రారంభోత్సవం సందర్భ ంగా దేశాల మధ్య వర్ణ వివక్షతల మధ్యవైషమ్యాలు ఉన్న శాంతిని తీసుకొన రాగల శక్తి పోటీలకే ఉందని పేర్కొనడం ఎంతో స్ఫూర్తి అని అలాంటి స్ఫూర్తిని ఇవ్వగలిగే విధంగా శ్రీరామరెడ్డి జయంతి వేడుకల్లో క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. తుమకూరు జిల్లా మున్సిపల్ కమీషనర్ అశ్విజ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు శ్రీరామరెడ్డి ఆనాడే శ్వేత విప్లవంతో రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ రంగం అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ఆనాడే వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ సంస్థలు పెంపొందినప్పుడే రైతు అభివృద్ధి చెందగ లడని గుర్తించిన మహనీ యుడు శ్రీరా మరెడ్డి అని కొనియాడారు. శ్రీరామరెడ్డి జయంతి ఉత్సవాలను పురస్క రించుకొని నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల స్థాయిలో నిర్వహి ంచిన క్రికెట్ పోటీల్లో 67 జట్లు పాల్గొనగా గుండుమల ఎంజెపి పాఠశాల విద్యా ర్థులు విజేతగా నిలుంగా హరేస ముద్రం పాఠశాల విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. గత మార్చిలో పదవతర గతి పరీక్షల్లో ఉత్త మ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సైతం పోటీలను నిర్వ హించిగెలు పొందిన వారికి బహు మతుల ను ప్రధానం చేశారు. అలాగే గోవిందాపురం గంగులవాయి పాళ్యం గ్రామాల్లో పంటలు సాగుచేసి అత్యధిక దిగుబడులు సాధించిన రైతులకు కూడా బహుమతులను అందజే శారు. ఈ కార్యక్రమం మొత్తం ప్రజల మధ్యన కూర్చొని తిలకించి బహుమతి ప్రదానం చేసే సమయంలో మాత్రమే వేదిక మీదకు వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి.శ్రీధర్, నరసింహమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి శ్రీధర్, సదాశివరెడ్డి, నాయకులు ఈశ్వరప్ప, నాగభూషణం, నాగరాజు, వరదరాజులు నియోజకవరగంలోని కాంగ్రెస్ నాయకులు ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కీ॥శే॥ శ్రీరామరెడ్డి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న ఎస్‌పి.అశోక్

ప్రజల మధ్యలో కూర్చొని కార్యక్రమాన్ని తిలకిస్తున్న రఘువీరారెడ్డి

దున్నపోతుకు వినతిపత్రం సమర్పించి వినూత్నరీతిలో నిరసన

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త

చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరశిస్తూ చేపట్టిన టిడిపి దీక్షలు నేటితో 24వ రోజుకు చేరుకుంది. శుక్రవారం టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలోని నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మహిళా నాయకులు చేరుకున్నారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, జగన్ రెడ్డి మొద్దు నిద్ర వీడాలని, తన మొండి వైఖరి మార్చుకోవాలని, దున్నపోతు కువిన్నవించారు. టిడిపికి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్నారని, శాంతియుత పోరాటాన్ని ఆపలేరన్నారు. శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ప్పటికీ టిడిపి నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయిస్తూ బెదిరిస్తు న్నారని, ఈ బెదిరింపులకు బెదిరేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన 14 యేళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసిన బాబును ఎలాంటి ఆధారాలు లేకండా 28 రోజులు నిర్బ ంధించడం కేవలం కక్షపూరిత చర్యలేనన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, జగన్ రాక్షసపాలనకు స్వస్త